REGD. No. H 18

విడిప్రతి 0-25 పై.

19-5-67 శుక్రవారం


నెల్లూరు విలాస్ మహల్‌లో
20 తేది నుండి చూడండి
'వాన్ రయాన్స్ ఎక్స్‌ప్రెస్'
(కలర్ చిత్రం - ఫ్రాంక్ సినాట్రా, ట్రెవర్ హోవార్డ్ నటించారు.)
'గ్రేట్ ఎస్కేప్'కంటే కూడా గొప్ప యుద్ధఖైదీల పోరాటాల చిత్రం.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 39 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 20

క్రొత్త పెండ్లికొడుకులకు
అన్ని కొత్తరకాలు
★ ★ ★
టెరిలిన్ - టెరికాట్ - షర్టింగ్,
సూటింగులు వచ్చియున్నవి.
సిటి డ్రెస్ హౌసు
ఫోన్ : 444.
ట్రంకురోడ్డు - నెల్లూరు



భారత ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి

# జిల్లా రాజకీయాలు-

## రాష్ట్రపతి ఎన్నిక-ముఖ్యమంత్రికి మనస్తాపాన్ని కల్గించిన నెల్లూరుసభ్యులు

శ్రీ వి. సి. అస్వస్థులయ్యారు. 'లంగ్ క్యాన్సర్' అని వైద్యులు తేల్చారట. మద్రాసులోనే చికిత్సపొందుతున్నారు. ఆందోళనకేమీ ఆస్కారంలేదని తెలుస్తున్నది.

వి. సి. అనారోగ్యం నెల్లూరులో ఆందోళనకల్గించింది; వారి అనుయాయుల్లో, అభిమానులలోనేకాదు, అందరిలో నూ కల్గించింది. రాజకీయంగా వారిని విభేదించే వారిలోసైతం అవ్యక్తమైన సానుభూతి గోచరిస్తున్నది. వ్యక్తిగా వి. సి. ఎవ్వరికీ విరోధికాదు; అందరికీ అభిమానపాత్రుడు. ప్రజలకు అత్యంత సన్నిహితంగావుండి, అందరికీ నోటిలో నాలుకగావుండి, తన



పరిపూర్ణ ఆరోగ్యవంతులు కావాలి!

సహృదయతతో, వ్యక్తిత్వంతో, స్వయం ప్రతిభతో క్రిందినుండి నాయకత్వాన్ని నిర్మించుకొని, వృద్ధికివచ్చినవాడు. అదృష్టాలు, అవకాశాలవల్ల నాయకుడైనవాడు కాదు. ఇటీవల వారి నాయకత్వం వివాదగ్రస్తమైనదైనా, వారిని అనుసరించలేక పోయినా, వారికి భిన్నంగా పనిచేసినా, వారు అస్వస్థులైనారంటే అందరూ బాధపడినారు. వారు పరిపూర్ణఆరోగ్యవంతులు కావాలని, సహజ ఉత్సాహ ధోరవలతో ప్రజారంగంలో పనిచేయాలని అందరి ఆకాంక్ష.

వి. సి. ఇటీవల బాగుండడంలేదు. శారీరకబలహీనత స్పష్టంగా కనుపిస్తుండినది. సహజ గాంభీర్యం లోపించింది. అనారోగ్యవంతుడుగా కనుపిస్తుండినారు. క్యాన్సర్ వున్నదనే అనుమానం ఏమాత్రం వారిలో వున్నట్టులేదుకాని, ఆరోగ్యం విషయంలో తగినంత జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లేవుంది. తరచు మద్రాసుకు పోవడం, వైద్యపరీక్షలు చేయించుకోవడం జరుగుతుండినది. లంగ్‌క్యాన్సర్ అనేది మొన్ననే తేలినట్టుంది. అసలు వి. సి. చాల సంవత్సరాలనుండి ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా వుంటున్నారు. ఆహారనియమాన్ని పాటిస్తున్నారు. ఇటీవలే స్మోకింగ్‌కూడా పూర్తిగా మానివేశారట. క్యాన్సర్ గిన్సర్‌కు గురియవుతాననే అనుమానం వి. సి. లో ఏనాడూలేదుగాని, తన తండ్రి డయబెటీస్‌వ్యాధికి తాను వారసుడు కావ

—తరువ 6 వ పేజీలో

# ఆచార్య రంగాకు సన్మానం

## చిత్తూరు ఓటమి,శ్రీకాకుళం విజయాలవివరణ



కాంగ్రెస్ వాళ్ళయితే -మంత్రులైతేనో లేక యింకేదో అధికార హోదా పదవులోస్తేనో పూలమాలలు వేసి, విందులిచ్చి సన్మాన సంరంభాలు చేస్తారు. మరి పాపం ప్రతి పక్షంవాళ్లు -శాసన సభ్యులైతేనో, లేదా పార్లమెంటు సభ్యులైతేనో, లేక మరింకే చిన్న గుర్తింపు లభిస్తేనో సన్మానాలు చేస్తారు. అంతే లేదా.

కాని రంగాగారికి మొన్న గూడూర్లో జరిగిన సన్మానం ఆ మామూలు సంప్రదాయమైన కోవలోనిది కాకపోవచ్చు. ఆయన ప్రారంభంలో చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంనుండి పోటీచేస్తాననుకొన్నది పోటీ పోయాడు. అట్లాంటిది మూడునెలలు తిరక్కముందే శ్రీకాకుళంనుంది మళ్ళీ పోటీచేసి ఘనవిజయం గెల్చాడు. కాంగ్రెస్‌ను చెప్పి కొట్టిన మనుషి వాడు శ్రీ రంగాజీ. ఒక విధంగా అది రంగాగారి వ్యక్తిగత విజయం; మరొక విధంగా శ్రీకాకుళంలో స్వతంత్రపార్టీ యేర్పర్చుకొన్న స్థానం కావచ్చు; లేక మరొక విధంగా ప్రతిపక్ష పుద్యమాలకు కల్గిన విజయమే కావచ్చు. ఇన్ని విజయాలు యిమిడివున్నాయి కాబట్టి, కాంగ్రెస్ మంత్రులు - అధికారయంత్రాంగం హోరాహోరీగా పనిచేసినా రంగాగారు అక్కడ కాంగ్రెస్‌ను వుటం పెట్టారు కాబట్టి గర్వసూచకంగా

— తరువ 7 వ పేజీలో

గొప్ప అవకాశము!! ఈ తరుణం ప్రైజు మీదేకావచ్చు!!!

**కె. సి. చారిటీస్ ఫండ్ లాటరీ డ్రా తేది 2-7-67**

టిక్కెట్టు చందా రు. 1/- :: 14 టిక్కెట్లు రు. 10/-
మొదటిప్రైజు రు. 1,15,000/- మొదలు కనీసం రు. 20/- లు వరకు వివిధ తరగతుల ప్రైజులు గలవు.

**టారాబతి రాఫిల్ డ్రా తేది 23-7-67**

టిక్కెట్టు చందా రు. 1/- :: 15 టిక్కెట్లు రు. 10/-
మొదటి ప్రైజు రు. 1,10,000/- మొదలు కనీసం రు. 22/- ల వరకు వివిధ తరగతుల ప్రైజులు గలవు.

పోస్టుద్వారా టిక్కెట్లు పొందగోరువారు పేరు-విలాసము వివరములతో సైకము M. O. ద్వారా ఈ దిగువ అడ్రసుకు పంపుడు - టిక్కెట్లు వెంటనే పొందగలరు.

పూర్తి వివరములకు - అథరైజ్డు డిస్ట్రిబ్యూటరు:-
**N. V. ఆచారి - శ్రీనివాస్ ట్రస్ట్,**
ట్రంకురోడ్డు (టౌనుహాల్ ఎదుట) నెల్లూరు.



## గీతాయజ్ఞము

(ఆధ్యాత్మికోపన్యాసములు)

23-5-1967 తేదినుండి 11-6-1967 తేదివరకు ప్రతిదినము ఉదయం 7 గంటలనుండి, 8 గంటలవరకు నెల్లూరు స్టోనుహౌస్ పేట శ్రీ భగవద్గీతా భవనమునందును, సాయంత్రము 7 గంటల నుండి, 8-30 గంటల వరకు స్టోనుహౌస్‌పేట ఆర్. ఎస్. ఆర్. మున్సిపల్ హైస్కూలు ఆవరణమునందును కాళహస్తి శ్రీ శుకబ్రహ్మాశ్రమ స్థాపకులు అపర వివేకానంద స్వరూపులును శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యవర్యులునగు

**శ్రీ శ్రీ శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములు,** బి.ఎ.

వారిచే నెల్లూరు స్టోనుహౌస్‌పేట ప్రేమసంఘంవారి యాజమాన్యమున 28-వ గీతాయజ్ఞము జరుపబడును.

ఈ కార్యక్రమము 23-5-67 తేది సాయంకాలము 7 గంటలకు నెల్లూరు జిల్లాకలెక్టరు శ్రీయుతులు **యమ్. కే. మురళీధరరావు** ఐ. ఏ. యస్. గారి అధ్యక్షతన ప్రారంభింపబడును.

